# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గణనీయమైన మార్పులు



అల్లాదుర్గం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గం లోని ప్రభుత్వ వైద్యశాల, కేజీబీవీ పాఠశాల, ఎస్సీ వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.





సోమవారం 23 జూన్ 2025

పేజీలు : 10


# రైతుగా మారిన కలెక్టర్

- రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయి కలెక్టర్
- జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ
- జిల్లాలో ఎక్కడ విత్తనాలు ఎరువులు కొరతలేదు
- నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు



మండల పరిధిలోని ఎల్లంపల్లి తాండ రైతు విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలిస్తూ రైతుతో కలిసి కలుపు తీసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పొలం బాట పట్టారు. నిత్యం బిజీగా ఉంటూ ఆదివారాలు సెలవు రోజులను చూడకుండా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలిస్తూ జిల్లాలో సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా విట్టల్ బాగున్నావా మీకు ఎంత పొలం ఉన్నది మీరూ పత్తి పంటను ఎప్పుడు వేశారు. విత్తనాలు ఎక్కడ కొన్నారు, ప్రస్తుతం ఎలాగ ఉన్నది పత్తిలో చీడపీడలు నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, దిగుబడి వివరాలు అడిగిన కలెక్టర్ ప్రస్తుత వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులు ప్రభావం తెలియజేస్తూ అరక పట్టి పొలం దున్నారు. స్వయంగా కలెక్టరే వచ్చి పత్తి పంట సాగు వివరాలు తెలుసుకోవడంతో విట్టల్ రైతు ఆనందానికి అవధులు లేవు.

# ప్రపంచ క్రీడా వేదిక ఒలంపిక్



- అసంఘటిత భావాలను ఏకం చేసే అద్భుత విన్యాసాలు
- అన్ని ఆటలకు చేయూతనిచ్చే అపూర్వ కలయిక
- జడత్వం నుంచి చైతన్యానికి మార్చి శక్తిపాతం ఒలంపిక్ క్రీడలు
- జన్మభూమి కోసం త్యాగం చేసిన వీరుని స్ఫూర్తి,,, మారతన్ పరుగు

# ఇందిరమ్మ ఇళ్లు ఉన్నోళ్లకేనా..!

## బిఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుర్రం ఎల్లం



గ్రామాల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బిఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుర్రం ఎల్లం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు గూడు లేక వర్షాకాలంలో గుడిసెలకు కవర్లు కప్పుకుని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 22 :** శివ్వంపేట మండలం గోమారంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2011-2012 వ సంవత్సర లో పదవ తరగతి చదువుకున్న తమ తోటి మిత్రురాలికి ఆర్థిక అందజేశారు, శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన వడ్ల మాధవి కి హైదరాబాద్,మియాపూర్ ప్రాంతానికి చెందిన వడ్ల యాదగిరి తో 2013 లో వివాహం జరిగింది,వారికి ఇద్దరు సంతానంగా ఆడ పిల్లలు జన్మించారు,వారి అన్యోన్య దాంపత్య జీవితం చాలా సాఫీగా కొనసాగుతున్న సమయంలో విధి వక్రీకరించి వివిధ కారణాల వల్ల యాదగిరి మరణించడం జరిగింది, అప్పటినుండి మాధవి, ఇద్దరు పిల్లలతో జీవనం కొనసాగటానికి చాలా ఇబ్బందులు, ఎదుర్కొన్నది, ఇద్దరు పిల్లలతో పుట్టింటికి పెద్దగొట్టిముక్ల గ్రామానికి తిరిగి వచ్చి కూలీ, నాలి పనులు చేస్తూ పిల్లలను చదివించుకుంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలుసుకున్న తన చిన్న నాటి మిత్రులు రూ:40000 రూపాయలు ఆర్థిక అందజేసి తమతో చదువుకున్న మిత్రులకి అండగా నిలిచారు,ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ మిత్రులు చేసిన సహాయం నేను, నా పిల్లలు జీవితం లో మర్చిపోము అని కన్నీటి పర్యంతమయింది, ఈ కార్యక్రమం లో చిన్న నాటి మిత్రులు, కుంట నగేష్,ఏనుగు ఎల్లారెడ్డి,తాటి సాయికిరణ్,కుమ్మరి నాగరాజు, గుండ లక్ష్మణ్, కుమ్మరి ఆంజనేయులు, కుక్కల శ్రీకాంత్, కుమ్మరి అనిల్, మన్నే ప్రశాంత్, గుండ రమేష్, గుండ శ్రీకాంత్, గోరకంటి స్వామి, మన్మధరెడ్డి, జిట్టా శ్రీకాంత్ పోతగాళ్ళ నరేష్, నీరుడి శ్రీకాంత్, చెంది శంకర్ తదితరులు పాల్గొన్నారు,

# 25న శ్రమ జీవన కెరటాల పుస్తకవిష్కరణ సభ విజయాతం చేయండి

**తోట లక్ష్మణ్, అంకిరెడ్డిపల్లి నర్సింలు..**



**గజ్వేల్ :- జూన్ 22 ప్రజా జ్యోతి** ఆదివారం రోజున శ్రమ జీవన కెరటాల పుస్తకావిష్కరణ సభకు గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్, జగదేవ్పూర్ ,ములుగు, వర్గల్, గజ్వేల్, కుకునూరు పల్లి, కొండపాక మండలాల్లోని పలు గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని తోట లక్ష్మణ్, అంకిరెడ్డిపల్లి నరసింహులు మండల నాయకులు కలిసి గ్రామాల పర్యటన చేసి కార్మికులను సభకు ఆహ్వానించడం జరిగింది. అందులో భాగంగా వారు మాట్లాడుతూ గత గత ప్రభుత్వం కార్మికులను విస్మరించి అనేక సంక్షేమ పథకాలు దుబార ఖర్చులకు వాడినారని వారు అన్నారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో నడుస్తుంది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డును అప్పజెప్పి చేతులు దులుపుకోవాలని చూస్తూ ఉన్నది కాబట్టి కార్మికులు ఐక్యమత్యంతో ఉద్యమించి వెల్ఫేర్ బోర్డును కాపాడుకోవాలని లక్ష్మణ్, నరసింహులు కోరారు 1996 చట్టం అనేక మంది కార్మికులు ఉద్యమాలు చేసి చట్టాన్ని సాధించుకొని అనేక కారణాలవల్ల మరణించిన వారి కోసం శ్రమ జీవన కెరటాల పుస్తకం రచించడం జరిగింది. వారి త్యాగాలను వారి చైతన్యాన్ని కార్మికులకు స్ఫూర్తిదాయకమని వారు గుర్తు చేశారు ఈ పుస్తక కార్యక్రమానికి ఈనెల 25న ప్రభుత్వ ఫంక్షన్ హాల్ మరుకులో ఆవిష్కరణకు అందరూ రావాలని తోట లక్ష్మణ్, అంకిరెడ్డిపల్లి నర్సింలు కోరారు పలు గ్రామాల సంఘాల అధ్యక్షులు మండలం నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు వెళ్లి విద్యార్థి ఆత్మహత్య

**- చాట్లపల్లిలో విషాదం**



**జగదేవపూర్: జూన్ 22(ప్రజాజ్యోతి)** ఉన్నత చదువులకు వెళ్లిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉన్న ఒక్క కొడుకు ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. అందరితో కలిసిమెలిసి ఉండే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో చాట్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. చాట్లపల్లి గ్రామానికి చెందిన బరిఎ భిక్షపతి, కవిత దంపతులకు కొడుకు అజయ్(21) కూతురు ఉన్నారు. అజయ్ పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొఫెసర్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన అజయ్ ఈ నెల 10న తిరిగి మళ్లీ కళాశాలకు వెళ్లారు. కళాశాలకు వెళ్లిన పది రోజుల్లోనే ఏమైందో ఏమో కానీ విద్యార్థి అజయ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. జరిగిన ఘటన స్థలానికి వెళ్లారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. మృతదేహాన్ని 22న ఆదివారం ఉదయం హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అక్కడి నుండి వాహనాల్లో చాట్లపల్లి గ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు కంటతడి పెట్టారు. అలాగే అందరితో కలిసి మెలిసి ఉండే అజయ్ అకాల మృతి పట్ల స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు చివరి చూపు చూసేందుకు తండోపతం డబ్బులు వచ్చి అంతక్రియలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి చాట్లపల్లి గ్రామానికి చేరుకొని అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదవాలని ఒకసారి కాకపోతే ఇంకొకసారి లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. వారి వెంట చాట్లపల్లి సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్త ఎంపిటిసి కావ్య దుర్గయ్య జగదేవపూర్ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు నాయకులు తదితరులున్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడుతున్న చిన్నారులు

**విత్తనాలు పెట్టాం వర్షాలు లేక రైతన్నలకు ఇబ్బందులు**



**రాయపోల్, జూన్ 22 ప్రజా జ్యోతి :** మృగశిర కార్తె పూర్తయినప్పటికీ జూన్ చివరివారం వచ్చినా చినుకు జాడ లేకపోవడంతో రైతన్న ఎదురుచూపులు తప్పడం లేదు. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ వరుణ దేవుడు కరుణించాలనివర్షాలు కురవాలని కోరుకుంటున్నారు. గ్రామాల్లో చిన్నారులు వానాలు పడాలని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా రోకలికి కట్టిన వస్త్రంతో కప్పను ఉంచి ఇల్లిల్లూ తిరుగగా మహిళలు బిందెలతో నీళ్ల తెచ్చి కప్పతల్లి తడిసేలా నీళ్ల పోయడంతోపాటు చిన్నారులపై నీళ్ల పోశారు. ఈ సందర్భంగా చిన్నారులు వాన దేవుడో వానదేవుడువానలు కురవాలి వాన దేవుడా అంటూ పాటలు పాడారు. కప్పతల్లికి నీళ్ల పోస్తే వానదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడని చిన్నారులు కప్పతల్లి ఆటలతోనైనా వర్షాలు పడాలని, పంటలు పండాలని రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులు కప్పతల్లి ఆటలు ఆడటం కనిపించింది. విత్తనాలు వేసి నెల రోజులు గడుస్తున్నా వర్షాల జాడ లేకపోవడంతో గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆటలు, చిన్నారులు కప్పతల్లి ఆటలు. గ్రామాల్లో బొడ్రాయి పండుగలు చేస్తున్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని రైతులు నిత్యం ఆకాశం వంక చూస్తున్నారు. ఇకనైనా వరుణదేవుడు కరుణించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## సిద్దిపేట జిల్లా వర్గల్ మండల్ గ్రామంలో మత్స్యకారులకు శిక్షణ



ఇచ్చి వాళ్ళ వృత్తి నైపుణ్యత పరీక్ష పెట్టి మరి 80 మంది పరీక్షలో పాస్ అయిన వాళ్లకు వాళ్లకు ప్రోసిడింగ్ కాపీ మరి ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది మరి వాళ్లకు ప్రమాద బీమా కూడా దాంట్లో ఏర్పాటు చేయడం జరిగింది ప్రమాద బీమలో చెరువులో చేపలు పట్టడానికి పోతే చనిపోతే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఉంటది అదే విధంగా యాక్సిడెంట్ అయితే గాని పిడుగు పడితే గాని పాము ఘాటు గాని కరెంట్ షాట్ కొడితే గాని వాళ్లకు ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఉంటది కాబట్టి వాళ్లందరికీ వర్తిస్తది కాబట్టి ఒకవేళ అలాంటి ఎక్కడ ఎవరికైనా ప్రమాదం జరిగితే ఐదు రోజులు లోపే మత్స్య శాఖ ఏది సిద్దిపేట గారికి ఒక అప్లికేషన్ పెట్టుకొని వాళ్ళ పేరు పూర్తిగా రాసి ఒక ఆధార్ కార్డు తీసుకొస్తే దానిమీద నమోదు చేసుకొని ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా ఇన్సూరెన్స్ వల్ల పంపుతాడు కాబట్టి వాళ్లకు ఇన్సూరెన్స్ వర్తించడు కాబట్టి ఇలాంటి ఎవరైనా జరిగిన గాని వెంటడే మత్స్యశాఖ అధికారులకు తెలియజేయగలరని తెలియజే


# రైతుగా మారి అరక పట్టి పొలం దున్నిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయి కలెక్టర్

జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ

జిల్లాలో ఎక్కడ విత్తనాలు ఎరువులు కొరతలేదు

నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని ఎల్లంపల్లి తాండ రైతు విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలిస్తూ రైతులతో కలిసి కలుపు తీసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పొలం బాట పట్టారు. నిత్యం బిజీగా ఉంటూ ఆదివారాలు సెలవు రోజులను చూడకుండా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలిస్తూ జిల్లాలో సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా విట్టల్ బాగున్నావా మీకు ఎంత పొలం ఉన్నది మీరూ పత్తి పంటను ఎప్పుడు వేశారు. విత్తనాలు ఎక్కడ కొన్నారు, ప్రస్తుతం ఎలాగ ఉన్నది పత్తిలో చీడపీడలు నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, దిగుబడి వివరాలు అడిగిన కలెక్టర్ ప్రస్తుత వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులు ప్రభావం తెలియజేస్తూ అరక పట్టి పొలం దున్నారు. స్వయంగా కలెక్టరే వచ్చి పత్తి పంట సాగు వివరాలు తెలుసుకోవడంతో విట్టల్ రైతు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సరిపడ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు భరోసా కింద ఆదివారం వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సాగు అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

# ప్రపంచ క్రీడా వేదిక ఒలంపిక్



ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 22 మానవ జీవితంలో పోటీ లేని జీవితం నిస్సారమైందని చరిత్రలో ప్రతి ఒక్కరు ఏదో సాధించాలని పోటీ తత్వంతో రాజ్యాలను యుద్ధాలను సాగించారు పోటీ లేని జీవితం సారంలేని వంటకం వంటిది ప్రతి వ్యక్తి తాను తన స్వార్థం కోసం జీవన మనుగడ కోసం నిరంతరం మనసును ఏకీకృతం చేసి కష్టపడుతుంటాడు కానీ అతనికి ఏదో లోటు నిస్సారమైన జీవితం ఏమిటని తనం తను ప్రశ్నించుకుంటాడు అలాంటప్పుడు అతడు ఏదో ఒక వినోదమైన ఆనందమైన మార్గం కోసం అన్వేషిస్తాడు తాను పడ్డ కష్టాలు మానసిక ఒత్తిడి లోనుంచి బయటపడి తనలోని నిస్సారతను ఆనందం ద్వారా మళ్లీ తన నిత్య కృత్యంలో ముందుకు వెళుతూ శక్తిని పొందుతున్నాడు వివరంగా చెప్పాలంటే తన కార్యక్రమాలకు ముందుకు వెళ్లడానికి అతడు పొందిన ఆనందం ప్రపంచంలో మానవుడే కాకుండా క్రూర జంతువులైన సింహాలు పులులు విష సర్పాలు కూడా తన నిత్యజీవితంలో ఆహార సంపాదన వేట ముందు తర్వాత కూడా ఆటలు సయ్యాటలు ఆడుతూ తన తన నిత్యజీవితంలో ముందుకు వెళుతున్నది ఇది మానవునికి తర్వాతే గుర్తించడం విశేషం సృష్టిలో మానవ జననంలో యుద్ధాలు పరస్పర మారణ హోమాలు సృష్టించిన క్రూరులైన వ్యక్తులు కూడా ఆటల్లో పాలుపంచుకొని ఆనందపడటం సహజం ఫుట్బాల్ క్రీడకు అంకురం పడిన శత్రువు తలను నరుక్కొని వచ్చి తోలుతో చుట్టి రెండు జట్టులుగా మారి కాళ్ళతో ద్వేషంతో తన్నుతూ వచ్చిన నేడు ఫుట్బాల్ గా మారింది అలాగే గ్రీస్ తన చుట్టూ దేశాలతో భీకరమైన యుద్ధాలను చేస్తూ ఉండేదని యుద్దాలతో విజయాలతో అపజయాలతో అలిసిపోయిన రాజులు వీరులు తమ మధ్యలో ఒక ఒప్పందం ప్రకారం ఒకచోట క్రీడా వేదికను ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇదే ఒలంపియా అనే స్థలంలో జరిగింది ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి క్రీస్తుపూర్వం ఎనిమిదో శతాబ్దం లో జరిగిన ఈ క్రీడా వేదిక అప్పటి క్రీడలైన గుర్రపు స్వారి కుస్తీ పోటీలు వీలు విద్య రకాల పోటీలు జరిగేవి మధ్యలో గ్రీకు రాజు వీటిని నిలిపివేయడంతో కొన్ని వందల సంవత్సరాలు ఒలంపిక్ పోటీలు నిర్మించడం జరిగింది 1896లో అదే స్థానంలో మళ్లీ క్రీడా పోటీలను వేదిక ఏర్పాటు చేయడం జరిగింది ఇలా మొదలైన ఒలంపిక్ క్రీడలు కొన్ని మాత్రమే పోటీల నిర్వహిస్తూ కొనసాగింది మొదట్లో క్రీస్తుపూర్వం పోటీలలో గెలుపొందిన వారికి అక్కడి ఆలివ్ తీగలతో చేసిన రింగులను బహూకరించేవారు దాని విలువ అత్యంత అమూల్యమైందని అప్పటివారు గర్వించేవారని మనకు తెలుస్తుంది ప్రస్తుతం ఆటలేని జీవితాలు ఏ గ్రామీణ ప్రాంతం నుంచి దేశ రాజధాని వరకు జీవితంలో భాగంగా మారింది వాటిని గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు తీసుకువెళ్లే సత్తువ ఉన్న వేదిక ఒలంపిక్ ప్రతి ఒక్కరు ఈ విశ్వ క్రీడా కురుక్షేత్రంలో తమ యొక్క ప్రతిభను చాటి తీసుకున్న స్థానాన్ని ప్రపంచంలో ఒక చరిత్ర లిఖించబడుతున్నది ఒలంపిక్ దే సందర్భంగా రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ మరియు ఫుట్బాల్ అకాడమీ ద్వారా విద్యార్థులకు క్లబ్బు సభ్యులకు ఫుట్బాల్ ఆర్చరీ హాకీ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తూ క్రీడలు అందరు పూర్తి పొందాలని నిర్వహిస్తున్నది

## 24 న మెదక్ కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్




మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 22: ఈ నెల 24న మెదక్ జిల్లాలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హస్నకొండ దయాసాగర్ లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అట్రాసిటీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున బాధితులు తమ సమస్యలపై పిర్యాదులు చేయాలన్నారు. జిల్లాలోని అట్రాసిటీ కేసులు, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంకు కమిషన్ ను సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

-అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



అందోలు, జూన్ 22, (ప్రజా జ్యోతి): సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అభివర్ణించారు. ఆదివారం మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు నిరుపేదలను ఆర్థిక ఊబిలో కూరుకు పోనీయకుండా ఆదుకుంటుందని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నారన్నారు. మంచి ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అటవీ ప్రాంతంలో నాలుగు నెలల బాలుడు లభ్యం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)మండల పరిధిలోని కొండాపూర్ అటవీ ప్రాంతంలో నాలుగు నెలల బాలుడిని గుర్తుతెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు. అటుగా వెళ్లే కొందరు వ్యక్తులు బాలుడు ఏడుపునీ విని పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాలుడిని నర్సాపూర్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వైద్య పరీక్షల అనంతరం సంరక్షణ కేంద్రానికి తరలించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గణనీయమైన మార్పులు



మెరుగైన సౌకర్యాలతో కస్తూర్బా గాంధీ విద్యాలయాలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం జూన్ 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం అల్లాదుర్గం లోని ప్రభుత్వ వైద్యశాల, కేజీబీవీ పాఠశాల, ఎస్సీ వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఓపి వార్డ్ , ఫార్మసీ, ప్రాథమిక గది, పేషెంట్ వార్డును పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సిబ్బంది పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య ,రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆదివారం అల్లాదుర్గం లోని ఎస్సీ బాలుర హాస్టల్, కేజీబీవీ వసతి గృహంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం బాలుర ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేశారు. వసతి గృహం లోని నిత్యవసర సరుకుల స్టోర్ రూమ్ ను, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్ల ను పరిశీలించారు. సందర్భంగా హాస్టల్లో ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పిస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనాన్ని అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలు మరమ్మత్తులు ఉన్నాయని వార్డెన్, విద్యార్థులను, అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, ఎస్సీ హాస్టల్ వార్డెన్ కిషోర్ జోషి, ప్రాథమిక ఆరోగ్య సి హెచ్ ఓ సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది

-అందోల్ మండల భజరంగ్ దల్ సంయోజక్ ఆంజనేయులు

**ఆందోలు, జూన్ 22, (ప్రజా జ్యోతి):** ప్రతినిత్యం హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వల్ల ఆత్మ విశ్వాసం పెరిగి, భక్తులు తాము చేసే పనుల్లో విజయాలు పొందుతారని అందోలు మండల భజరంగ్ దల్ సంయోజక్ ఆంజనేయులు అన్నారు. మండల బజరంగ్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఒక్కో గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా 18 వ వారం మండలంలోని చింతకుంట గ్రామంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరిపించారు. గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందోల్ మండల బజరంగ్ దల్ పారాయణం వల్ల ఏకాగ్రత, సమస్యల నుండి విముక్తి, ధైర్యంతో కూడిన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ఇది ఏ పనినైనా విజయవంతంగా పూర్తి చేయడానికి సహాయపడుతుందని అన్నారు. హనుమాన్ చాలీసాను క్రమం తప్పకుండా పఠించడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. హిందూ సమాజాన్ని



జాగరణ చేయడం కోసం ఈ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని గత 18 వారాలుగా ఒక్కో గ్రామంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాము,ని ప్రతి హిందూ బంధువు తమ తమ గ్రామాల్లో జరిగే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం లో తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అందోల్ మండల సాహ సంయోజక్ హనుమందాస్, అందోల్ మండల ప్రఖండ ప్రముఖ్ రాకేష్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, నర్సింలు, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ఉన్నోళ్లకేనా..!

- బిఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుర్రం ఎల్లం

**జగదేవపూర్: జూన్ 22(ప్రజాజ్యోతి)** గ్రామాల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బిఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుర్రం ఎల్లం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారని గుర్తు చేశారు. గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు గూడు లేక వర్షాకాలంలో గుడిసెలకు కవర్లు కప్పుకుని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో ఇస్తామని నేడు తీరా చూస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందని ద్రాక్షగా మారిందని తెలిపారు. చిన్న వయసులో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి గూడు లేక అద్దె ఇళ్లలో పిల్లలతో బతకుబండిని కొనసాగిస్తున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని వాపోయారు. అలాగే ఏళ్ల తరబడిగా ఎట్టి కష్టాలు చేస్తూ కూలీన పెంకుటిల్లు, పూరి గుడిసెలో బతుకులు వెళ్లదీస్తున్న గరీబోళ్ల సొంతింటి కళ కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఉన్నవారికి కాకుండా పేదలకు ఇళ్లు మంటూ




చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోతే వారి పక్షాన నిలబడి ఇళ్లు వచ్చే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. రాయవరం గ్రామంలో చాలామంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి నిజమైన అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వీరశైవ లింగాయత్ నూతన కమిటీ సభ్యుల సన్మానం



**రాయికోడ్ జూన్ 22 (ప్రజా జ్యోతి)** మండల వీరశైవ లింగాయత్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం వీరభద్రేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మోట్లకుంట సంగమేష్, బి. దత్తు పటేల్, డి. రవి పటేల్, బి. అమర్ పటేల్, బి. సంతూ పటేల్. బరుర్ శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి మెమో పోగొట్టుకున్న విద్యార్థి



Board of Secondary Education
TELANGANA STATE, INDIA
SECONDARY SCHOOL CERTIFICATE
REGULAR PC/16/25340/0182295/4
CERTIFIED THAT RATHOD GARMYA NAYAK
FATHER'S NAME RATHOD MARUTHI
MOTHER'S NAME RATHOD SAKKU BAI
ROLL NO. 2016114158
DATE OF BIRTH 25/06/2004 (TWO FIVE JUNE TWO ZERO ZERO FOUR)
MEDIUM ENGLISH
Has Declared Passed SSC EXAMINATION held in MARCH-2020
Cumulative Grade Point Average (CGPA): 9.8

**సిర్గాపూర్ జూన్ 22 (ప్రజాజ్యోతి) :**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని జీవుల నాయక్ తండాకు చెందిన రాథోడ్ గర్మ్యా నాయక్ తండ్రి రాథోడ్ మారుతీ కి సంబందించిన పదో తరగతి మెమో నెంబర్ 2016114158 గల సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ బ్యాగు నారాయణ్ ఖేడ్ లో పోగుట్టుకున్నారని సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఒక వ్యక్తి ఎంతో కష్టపడి చదువుకున్న పత్రాలు, పై చదువు కొరకు ఉపయోగపడే సర్టిఫికెట్ అ వ్యక్తి పై చావులకొరకు గాను జీవితంలో ఉన్నత స్థాయికి, ఉద్యోగాల కొరకు ఉపయోగపడే సర్టిఫికెట్ లు ఎవరికైనా దొరికితే సర్టిఫికెట్ కు సంబందించిన వారి అడ్రస్కు గాను, సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు అందించి సహాయ పడిన వారావుతారని అన్నారు.

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 22** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు ,సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఆలయ చైర్మన్, డైరెక్టర్లు ఆలయ సిబ్బంది రాజు అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు